01ATP07F_01ATP07F.qxd 07-03-2024 PM 11:34 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 08 మార్చి 2024 పేజీలు : 04

# పాముదుర్తి కుటుంబానికి ఎదురొడ్డి

- పార్టీకి అండగా సంగా కుటుంబం



యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో ← సంగాసుధాకర్ (ఫైల్ ఫోటో)

**పుట్టపర్తి, మార్చి 07, ప్రభాతవార్త**

బుక్కపట్నం మండలంలో ఫ్యాక్షన్ గ్రామమైన పాముదుర్తిలో మాజీ ఎమ్మెల్యే దివంగత నేత అయిన పాముదుర్తి రవీంద్ర రెడ్డికి ఎదురొడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ఆ గ్రామంలో సంగా కుటుంబీకులు పార్టీకి అండగా నిలుస్తూ వచ్చారు. ప్రస్తుతం సంగా కుటుంబంలోని యువ నేత సంగా సుధాకర్ తెలుగుదేశం పార్టీలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్న నియోజకవర్గ నేతల్లో పార్టీ శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న వారిలో ఆయన ఒకరు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి యువనేత మిగతా 2 లో...



బుక్కపట్నంలో రామాలయ నిర్మాణానికి చెక్‌ను అందిస్తున్న సంగా సుధాకర్ (ఫైల్ ఫోటో)




# సమాజ సేవలో తరిస్తూ...

- పార్టీ ఉన్నతికి శ్రమిస్తున్న సామకోటి



అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తున్న సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి, మార్చి 07, ప్రభాతవార్త**

సమాజ సేవలో తాను సైతం అంటూ తనకు తోచిన రీతిలో సేవ చేస్తూ పలువురు ఆదరాభిమానాలు చూరగొంటున్న నేత సామకోటి ఆదినారాయణ. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా పార్టీ అధిష్టానం ప్రత్యేక గుర్తింపు ఇవ్వడంతో పార్టీ శ్రేయస్సే పరమావధిగా పార్టీ ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గానికి 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన ఆయన తదనానంతరం 2019లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుండి భగవాన్ సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ పార్టీ అధిష్టానం చేపట్టే పలు కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ ఉన్నతికి తన వంతు కృషి చేస్తున్నారు. సామకోటి చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా మచ్చుకు కొన్నింటి గమనిస్తే నియోజకవర్గంలోని సుబ్బరాయనిపల్లి గ్రామంలో రామాలయం అభివృద్ధికి గాను రూ.20 వేల విరాళం, ఓడిసి మండలంలో రమణ అనే రైతుకు పశుగ్రాసాన్ని అదే మండలంకు చెందిన గొర్రెల కాపరికి ఆర్థిక సాహాన్ని అందించారు. వెంగళమ్మ చెరువు గ్రామంలో మరో రైతుకు సంబంధించిన గడ్డివాములు కాలిపోగా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లాకేంద్రంలో నెల రోజులుగా ఉచిత అన్నా క్యాంటీన్‌ను నిర్వహిస్తుండడంతో పాటు చలివేంద్రాల ఏర్పాటు, నీటి కోరత ఏర్పడిన సందర్భంలో ట్యాంకర్లతో నీటిని వివిధ కాలనీలకు సరఫరా చేశారు. నియోజకవర్గంలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు నిరుపేద కుటుంబీకులకు తాత్కాలిక ఉపశమనం కోసం కొంత ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబీకులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రజా వ్యతిరేక విధానాలను ఒక వైపు ఎండగడుతూ, బాబూ ష్యూరిటీ... భవిష్యత్తు గ్యారెంటీ... సూపర్‌సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ పలువురిని తెలుగుదేశంవైపు ఆకర్షించేందుకు తన అనుచర గణంతో పలు గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు ప్రయత్నాలు సాగిస్తునా ్నరు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందన్న నినాదాలతో ప్రచారంగావిస్తున్నారు.

నియోజకవర్గంలోని కొత్తచెరువులో 8వ తేదిన యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన శంఖారావం సభను విశేష జనసమూహంతోవిజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అరాచక పాలన నుండి విముక్తి పొందేందుకు అందరూ కంకణబద్ధులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో సామకోటి ఆదినారాయణ (ఫైల్‌ఫోటో)






04ATP07_04ATP07.qxd 07-03-2024 PM 11:35 Page 1



# మంత్రి పెద్దిరెడ్డి జైలుకే

## - కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా
## - హిందూపురం శంఖారావంలో నారా లోకేష్

హిందూపురం, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర పదజాలాన్ని ఉపయోగిస్తూ వ్యాఖ్యలు చేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే పాపాల పెద్దిరెడ్డిని జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొల్ల కుంటలో టిడిపి కార్యకర్తల సమావేశంలో శంఖారావం కార్యక్రమాన్ని నిర్వ హించారు. లోకేష్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాను దోపిడీ చేసి క్యాన్సర్‌లా మారిన పెద్దిరెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు రేడియేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా వు న్నారన్నారు. ఇప్పుడు అతని కన్ను హిందూపురంపై పడిందంటూ అస భ్యక రరీతిలో వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లాను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్, హంద్రీనీవా ఫేజ్-2 బ్రాంచ్ కెనాళ్ల అభివృద్ధి టిడిపి ప్రభుత్వమే చేసిందన్నారు. జగన్ పాదం మో పాక ఏపిలో 50 ఏళ్లలో ఎన్నడూలేని కరువు వచ్చిందన్నారు. జీడిపల్లి, పేరూరు ప్రాజెక్టులను టిడిపి ఏర్పాటు చేస్తే వైసిపి దానిని పక్కన పెట్టిం దన్నారు.రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం తామే చేశామన్నారు. హిందూపురం నియోజక వర్గం టిడిపి కంచుకోట అని మా కుటుంబాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుండో ఆదరిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. అన్న ఎన్‌టిఆర్‌ను ఇక్కడ గెలిపించి సిఎం చేశారని తన ఇద్దరు మామయ్యలు హరికృష్ణ, బాల కృష్ణను కూడా ఎమ్మెల్యేను చేశారన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్ని కల్లో బాలయ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. గొల్లపల్లి ప్రాజెక్ట్ నుండి పట్టణానికి తాగునీటిని తెచ్చారని సిమెంట్ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, పశు సంవర్ధక ఆసుపత్రిని తామే నిర్మించామన్నారు.

హిందూపురంలో వైసిపి పాలన అవినీతిమయంగా మారిందన్నారు. బాల



హిందూపురంలో ప్రసంగిస్తున్న లోకేష్



హాజరైన కార్యకర్తలు

కృష్ణ నీతి, నిజాయితీకి నిదర్శనని అభివర్ణించారు. టిడిపి ప్రభుత్వం రాగానే హిందూపురం నియో జవ ర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పించారు. భూగర్భ డ్రైనేజి నిర్మాణం, రోడ్లు, లేపాక్షి హబ్‌లో ఈ ప్రాం తీయులకు ఉద్యోగాలు ఇస్తామ న్నారు. 2024 నుండి టిడిపి కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చే సి ఆదుకుంటుందన్నారు. సమావేశంలో తన వెంట తెచ్చుకున్న రెడ్ బుక్‌ను చూపుతూ వైసిపికి కొమ్ము కాచిన అధికారుల జాబితా ఇందులో వుందని చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను జైలుకు పంపిస్తామని పునరు ద్ఘాటించా రు. టిడిపి కష్టాల్లో వున్నప్పుడు పవన్ అన్న అండగా వున్నారన్నారు. అన ంతరం క్లస్టర్ బూత్ ఏజెంట్లకు కిట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ హామీలను ప్రచారం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో జిల్లా అధ్యక్షులు పార్థసారధి, బాలకృష్ణ పిఎలు సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, మున్సిపల్‌మాజీ చైర్మన్ అనిల్‌కుమార్, మంగేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ప్రభుత్వాన్ని తుంగతో తొక్కుతాం..జగన్‌ను ఇంటికి పంపుతాం

## కోటికత్తికేసు రుజువు అవుతుంది - అవినాష్‌రెడ్డి జైలుకెళ్లడం ఖాయం
## పెనుకొండ శంఖారావం సభలో వైసీపీపై నిప్పులు చెరిగిన లోకేష్



మాట్లాడుతున్న నారాలోకేష్



మాట్లాడుతున్న సవిత



మాట్లాడుతున్న బి.కె.పార్థసారధి



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పెనుకొండ మార్చి07 ప్రభాతవార్త

వైయస్సార్ ప్రభుతాన్ని తుంగలో తొక్కుతాం..జగన్‌ను జైలుకు పంపు తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ వైసీపీపై నిప్పులు చెరిగారు. గురువారం పట్టణంలోని మడకశిరరోడ్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి సవిత అధ్య క్షతన శంకరావారం సభ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ ులర్పించారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ..అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం చేసి అభివృద్ధి శూన్యం అన్నారు. మూడురాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజదాని లేకుండా చేసిన మూర్ఖుడు జగన్ అన్నారు. జగన్ బటన్‌లు నొక్కడం తప్ప ఏమి తెలీయదన్నారు. రూ.500కోట్ల వ్యయంతో ప్యాలేస్ నిర్మించుకున్నారు. వైజాక్‌లో ఎక్కడ చూసిన బస్‌షెల్టర్లు తప్ప ఏమి కనపడవుఅన్నారు. విశాక నుంచే సిద్ధం అంటూ అక్కడి నుంచి ప్రమాణా స్వీకారం చేస్తాననడం హాస్య స్పదం అన్నారు. కోడికత్తి రూపంలో గ్రాఫిక్స్ ఏర్పాటు చేసి కోటికత్తి టవర్స్ అని ఎద్దేవా చేశారు. అమ్మ, చెల్లిని తదిమేసిన వాడు రాష్ట్ర ప్రజలకు ఏమి చేస్తాడని ప్రశ్నించారు. సొంత చెల్లికే భద్రత లేకుండా ప్రజలకు భద్రత ఉంటు ందా అని ప్రశ్నించారు. వైఎస్ వివేకా హత్య జగనాసుర రక్త చరిత్ర అన్నా రు. రెండునెలల్లో ప్రజా ప్రభుత్వం వస్తుందని, ఖచ్చితంగా అవినాష్‌రె డ్డి జై లుక వెళ్లడం ఖాయం అన్నారు.మన ప్రభుత్వం ఏర్పాడిన వందరోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. బీసీలు బ్యాక్‌జెంచ్ కాదని, బ్యాక్ బోన్ అని జగన్ అన్నారు. మీరు ఏమీ పీకారని ప్రశ్నించారు. బీసీలను అన్ని విధాలుగా జగన్ మోసం చేశారన్నారు. బీసీ కష్టాలు గుర్తించి 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్ ఇస్తామన్నారు. బీసీల కోసం ప్రత్యేక చట్టం తీసుకు వస్తాం, బీసీ కుల దృవీకరణ ప్రతాలు శాస్వతంగా ఇస్తామన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే మాకు ఎంతో ఇష్టం అన్నారు. కరువుతో అల్లా డుతున్న జిల్లాకు వ్యవసాయ, తాగునీరు అందించిన ఘనత చంద్రబా బుకు దక్కుతుందన్నారు. కియా పరిశ్రమ తీసు కువచ్చి 50 వేల మందికి ఉద్యోగా లు కల్పించన ఘనత టీడిపి దే అన్నారు. అనంతపురాన్ని హర్టికల్చర్ హబ్ గా మలిచామన్నారు. రూ.2వేల కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చామన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రైతులకు డ్రిప్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన పాపన పోలేదన్నారు. పెనుకొండ నియో జకవ ర్గంలో బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పను లు చేశామ న్నారు. 500 కిలో మీటర్ల సీసీ రోడ్లు వేశామన్నారు. రూ.1500 కోట్లు వివిధ అభివృద్ధి పనులు చేశాం, గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పెనుకొండకు తాగునీరు అందించామని ఆయన వివరించారు.

**బడుగు బలహీన వర్గాలను అణగదొక్కి పైచాచిక ఆనందం పొందుతున్న రాక్షసుడు జగన్ : సవిత**

రాష్ట్రం విద్వంసం సృష్టించి అన్ని రంగాలను నాశనం చేశారని, బడుగు బలహీన వర్గాలను అణగదొక్కి పైచాచిక ఆనందం పొందుతున్న రాక్షసుడు జగన్ అని సవిత మండిపడ్డారు. పెనుకొండకు వలస పక్షులు వచ్చి దోచుకుని వెళ్లుతున్నాయని, మరో వలస పక్షి కళ్యాణ దుర్గం నుంచి వచ్చిందన్నారు. ఇక్కడికి వచ్చిన వసలపక్షి ఉషశ్రీ వాలంటీర్లను అడ్డుపెట్టుకుని బెదిరింపుకుల పాల్పడుతోందన్నారు. వాలంటీర్లకు ఇంటి పట్టాల ఆశ చూపి టిడిపి కార్యక ర్తలను వైసీపీలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తోందన్నారు. జగన్ రెడ్డి సం సూర్ణ మద్యపాన నిషేదం అన్నారు. సాక్షాత్తు మంత్రే మద్యం ఏరులై పా రిస్తోందని ఆమె ఆరోపించారు. కళ్యాణ దుర్గంలో వాలంటీర్లకు ఏమి చేసిందో తెలుసుకోవాలన్నారు.

**కార్యకర్తల కోసంఎన్నో కష్టాలు పడ్డా..నా ఆర్థిక మూలాలు దెబ్బశారు : బి.కె.పార్థసారథి**

2019 ఎన్నికల తర్వాత స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణ నన్ను చాలా ఇబ్బందులకు గురిచేశారన్నారు. నా ఆర్థిక మూలాలు దెబ్బతీసేందుకు విజి లేన్స్ దాడులు చేయించారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసి తగ్గేదే లేదు అం టూ కార్యకర్తలకు అండగా ఉన్నానని బి.కె. వివరించారు. కియా పరిశ్రమ కోసం రైతులకు అండగా నిలబడి ఎకరా రూ.10లక్షల50 వేలు ఇప్పించామ న్నారు. అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యాక్రమంలో ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి నిమ్మలక్రిష్టప్ప, ఇన్‌చార్జ్ రవీంద్ర జనసేన నాయకులు కూమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన టిడ్కో లబ్ధిదారుల సొంతింటి కల

## - రూపాయి ఖర్చుతో రిజిస్ట్రేషన్‌పత్రాలను అందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి - ఆనందంలో టిడ్కో లబ్ధిదారులు

ధర్మవరం రూరల్, మార్చి 7 ప్రభాతవార్త

పట్టణంలోని పేదవారి సొంతింటి కలను సాకారం చేశామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడ్కో అపార్ట్‌మెంట్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని 1,440 మందికి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమె ంట్ పత్రాలను పంపిణీ చేయడం నాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. గతంలో చంద్రబాబు టిడ్కో అపార్ట్‌మెంట్ కమిషన్లకు కక్కుర్తిపడి, పేదలపై నెలవారి వాయిదాల పద్ధతిలో లాభం పొందాలని చూస్తే.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఉచితంగా పేదలకు ఈ అపార్ట్‌మెంట్లు నిర్మించి పేదలకు అందించడంతో రిజిస్ట్రేషన్ చేసి యాజమాన్య హక్కులను కల్పించి పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేశారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి కూడా ఇక్కడే కంకర వ్యాపారం చేశారని తెలిపారు. మొత్తం 75 కోట్లతో 30 బ్లాకులను నిర్మించడం జరిగిందన్నారు. ఇప్పటికే 1440 మంది లబ్ధిదారు లకుగాను 1000 మం దికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇల్లు పూర్తి అయిన వారు ఇంట్లో చేరుకోవచ్చని, ఆరాకురా పనులు ఇంకను పూర్తి కాలేదని వాటిని అనుకున్న సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. ధర్మవరంలో ఇప్పటికే 13000 మందికి ఇంటి పట్టాలను అందిం చడంతోపాటు గృహ నిర్మాణ సౌకర్యమును కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, కమిషనర్ రామ్‌కుమార్, కోటిరెడ్డి బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయ ణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, భ్యాగ్యలక్ష్మి, గోరకాటి పురు షోత్తంరెడ్డి, రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, కడప రంగస్వామి, ఉడుముల రామచంద్ర, కాచర్ల అంజి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మేడాపురం సూరి, కేశవరెడ్డి, సరితల బాషా, కత్తే పెద్దన్న, సుభాన్‌బాషా, తీర్థాల రమణ, బాలం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇంటి డాక్యుమెంట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

# వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడండి

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

మడకశిర టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

మూడు రాజధానుల పేరిట ఆంధ్రప్రదేశ్‌ను మూడు ముక్కలాటగా చేసిన జగన్‌కు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధం కావాలని కార్యకర్తలకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. గురువారం మడకశిర నగర పంచాయితీ పరిధజలోని చీపులేటి గ్రామ సమీపంలో శంఖారావం సభను తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో నారా లోకేష్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం, ప్రజలను పట్టిపీడిస్తోందని ఆ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలిచ్చే ఆవును కాదని దున్నపోతుకు పట్టం కట్టారని కార్యకర్తలతో పేర్కొన్నారు. బటన్ నొక్కితే డబ్బులు పడుతున్నాయని, మహిళలు ఆనందం చెందుతుంటే మళ్లీ రెడ్ బటన్ నొక్కి అందులో 90 శాతం నిధులను తన ఖాతాల్లోకి వేసుకుంటున్నారని ఆరోపించారు. వివేకానందరెడ్డి హత్య కేసును తాము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో అందుకు సంబంధించిన నిధులను జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబును అక్రమంగా 53 రోజులు అరెస్టు చేస్తే తొలుత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోన్ చేసి దైర్యం చెప్పారని కానీ తనను చంద్రబాబును పలకరించడానికి వస్తే అధికార పార్టీ అడుగడుగునా అడ్డంకులు కలిగించి కలువకుండా చేశారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో రౌడీ ఇజం చేసిన వారిని అధికారం చేపట్టిన 40 రోజుల్లో తిరిగి వారికి గుణపాఠం నేర్పిస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు 3వేలు నిరుద్యోగ భృతి, రైతులకు 20వేల ఆర్థిక సాయం అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టిసి బస్సు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి అందుకు అవసరమైన ఐదు లక్షల కోట్ల నిధులను కూడా కేటాయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా శాశ్వతంగా బిసి కుల దృవీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతపురం జిల్లాకు పరిశ్రమలు తెచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుం దన్నారు. అంతర్జాతీయంగా ఆగిపోయిన గురుకుల పాఠశాలను పూర్తి చేస్తామని, పట్టు రైతులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సొంత కార్యకర్తలకు కూడా అంగన్‌వాడీ పోస్టులను ఇవ్వకుండా అమ్ముకున్న ఘనత ఈ ఎమ్మెల్యేకు దక్కుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పార్థసారధి, జనసేన అధ్యక్షులు వరుణ్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, స్థానిక జనసేన అధ్యక్షుడు రంగస్వామి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శంఖారావం సభలో ప్రసంగిస్తున్న జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్



సభకు హాజరైన కార్యకర్తలు

# అనంతపురం అర్బన్ స్థానం జనసేనకే.. ?

## - ముగ్గురు పేర్లతో ఐవిఆర్ఎస్ సర్వే.. టికెట్ దక్కేదెవరికో - మొదటి వరుసలో టిసి.వరుణ్
## - ఐవిఆర్ఎస్ సర్వేతో టిడిపి నేతలు డీలా - అచ్చెన్నాయుడును కలిసిన వైకుంఠం ప్రభాకర్ చౌదరి



టి.సి.వరుణ్,



పెండ్యాల శ్రీలత,



కాయగూరల లక్ష్మిపతి,



ప్రభాకర్ చౌదరి

అనంతపురం, మార్చి 7 ప్రభాతవార్త బ్యూరో

రాబోయే శాసనసభ ఎన్నికల్లో అనంతపురం అర్బన్ స్థానం టిడిపి-జనసేన పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తోంది. జనసేన తరుపున అనంత పురం అర్బన్ స్థానానికి ఎవరైతే బాగుంటుందని 3 పేర్లు ఇచ్చి ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహించడం అనంతపురం నగరంలోని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జనసేన తరుపున టిసి.వరుణ్, పెంధ్యాల శ్రీలత, కాయగూర్ల లక్ష్మిపతిలలో ఎవరై తే బాగుంటుందని వారి పేర్లకు తగ్గట్టు 1, 2, 3 వారు ఈ ముగ్గురు ఇష్టం లేకపోతే నోటా నొక్కండి అంటూ బుధు, గురువారాల్లో ఐవిఆర్ఎస్ సర్వే ద్వా రా పట్టణ ప్రజలకు ఫోన్ కాల్స్ వచ్చాయి. ఈ ఫోన్ కాల్స్ మేరకు వారికి ఇష్టమైన పేర్ల దగ్గర నంబర్ నొక్కినట్లు తెలుస్తోంది. అనంతపురం అర్బన్ స్థానానికి వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బరిలో దిగనున్నారు. అధికారికంగా వైసీపీ ప్రకటించడమే తరువాయి. ఈ నేపథ్యంలో బలిజ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండటం, జనసేన ప్రభావం ఉండటం, తదితర కారణాల వల్ల అనంతపురం అర్బన్ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ జనసేనకు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ జనసేన తరపున అభ్యర్థులు బరిలో దిగే అవకాశం కనిపిస్తోంది. ఐవిఆర్ఎస్ సర్వేలో భాగంగా టిసి వరుణ్, పెండ్యాల శ్రీలత, కాయగూరల లక్ష్మిపతి పేర్లు పరిశీలనకు వచ్చాయి. ఈ ముగ్గురిలో ఎవరికి టికెట్ దక్కుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. టిసి వరుణ్ కుటుంబం మొదటి నుంచి పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులతో సంబంధాలు ఉన్నాయి. రాజకీయాల్లో పాల్గొంటూనే వస్తున్నాయి. సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ప్రజా రాజ్యం పార్టీని పెట్టినప్పుడు 2009లో టిసి వరుణ్ చిన్నాన్న టిసి.ప్రకాష్ అనంతపురం అర్బన్ నుంచి పోటీ చేసి దాదాపు 30వేల ఓట్లు తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. 2019లో టిసి వరుణ్ జనసేన తరుపున పోటీ చేసి దాదాపు 11వేల ఓట్లు తెచ్చుకున్నారు. 2019 లో ఎలాంటి పొత్తులు లేవు. టిసి వరుణ్ జనసేన తరపున మొదట్లో రాయలసీమ జోనల్ కమిటీలో కీలకంగా ఉండే వాడు. కొన్నేళ్లుగా ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ కన్వీనర్‌గా టిసి వరుణ్ కొనసాగుత న్నా రు. పార్టీ కార్యక్రమాల్లో జనసేన తరుపున చురుకుగా పాల్గొంటున్నారు. టిడి పి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు సందర్భంగా కూడా టిడిపి -జనసే నలు కలిసి కార్యక్రమాలు నిర్వహించినప్పుడు టిసి వరుణ్ పాల్గొన్న విషయం తెలిసిందే. 2024 ఎన్నికల్లో పొత్తులో భాగంగా జనసేన తరుపున పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని టిసి వరుణ్, పట్టుదలతో ఉన్నారు. ఇక పెండ్యాల శ్రీలత విషయానికి వస్తే జనసేన పార్టీ తరుపున రాయలసీమ ఉమెన్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన పెండ్యాల శ్రీలత, అనంతపురంలోని బళ్లారి రోడ్డులో నివాసం ఉంటూ జనసేన తరపున పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోంది. పెండ్యాల శ్రీల త పార్టీ కార్యక్రమాలతోపాటు సొంతంగా మహిళలను అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసేందుకు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటూ వస్తోం ది. ఇటీవల కాలంలో ఎన్నికల బరిలో దిగాలన్న ఆలోచన తో అనంత పురం నగరంలోని పలు డివిజన్లలో మహిళా కార్యకర్తలతో కలిసి జనసేన తరపున ప్రచారం చేయడం గమనించ దగ్గ విషయం ఈమె కూడా ఈ ఎన్నికల్లో పొత్తులో భాగంగా జనసేన తరుపున పోటీ చేసి తన అదృ ష్టాన్ని పరీక్షిం చుకోవాలని చూస్తున్నారు. అదే విధంగా ఐవిఆర్ఎస్ సర్వేలో వచ్చిన పేరు కాయగూరల లక్ష్మిపతి విషయా నికి వస్తే ఇటీవల కాలంలోనే తెలుగు దేశం పార్టీ నుంచి జనసేనలో చేరిన విషయం తెలిసిందే. మాజీ రాజ్య సభ సభ్యు లు కెఎం.సైపుల్లా మద్దతు దారునిగా తెలుగుదేశం పార్టీలో కాయగూరల లక్ష్మిపతి కొన సాగేవారు. తెలుగుదేశంలో తెలుగు యువత తరుపున గతంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించేవారు. కాయగూరల లక్ష్మిపతి తండ్రి నారాయణస్వామి 1989లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా అనంతపుర ం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున అంబటి నారాయణరెడ్డి, టిడిపి తరుపున ప్రభాకర్‌చౌదరి, ఇండిపెం డెంట్‌గా ఖలీకుల్లాఖాన్ తదితరులు పోటీ చేయగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి మున్సిపల్‌చైర్మన్‌గా ఎన్నికయ్యా రు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అర్బన్ టికెట్‌ను జనసేన తరుపున ఆశిస్తున్న కాయగూరల లక్ష్మిపతి కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. ఈ విధంగా జనసేన తరుపున పరిశీలనలో ఉన్న ముగ్గురు పేర్లలో టిసి వరుణ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బలిజ సామాజిక వర్గానికి చెందిన టిసి వరుణ్ టికెట్ తమకే వస్తుందన్న ధీమాతో ఉన్నారు. బుధవారం అనం తపు రం జిల్లా పర్యటనలో ఉన్న నారా లోకేష్ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్య క్షులు టిసి.వరుణ్ పాల్గొనడం గమనార్హం. చివరకు పొత్తులో భాగంగా జనసే న తరుపున ఈ ముగ్గురిలో ఎవరికి కేటాయిస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

**టిడిపి అధ్యక్షులు అచ్చన్నాయుడుతో ప్రభాకర్‌చౌదరి బేటి :** అనంతపురం అర్బన్ స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి గురువారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నా యు డును కలిసి అనంతపురం అర్బన్ స్థానంలో ఉన్న రాజకీయ పరిస్థి తులను వివ రించడం చర్చనీయాంశంగా మారింది. అచ్చెన్నాయుడుకు ఏమి చెప్పా దన్నది స్పష్టంగా తెలియనప్పటికీ అనంతపురం అర్బన్ స్థానానికి టిడిపి -జనసేన పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీకి కేటాయించాలని అందులో భాగంగా తనకు సీటు ఇవ్వాలని ప్రభాకర్‌చౌదరి ప్రత్యేకంగా అభ్య ర్థించినట్లు సమాచారం. అనంతపురం అర్బన్‌స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించే అవకాశం ఉందని మీడియాలో ప్రచారం అయిన సమయంలో మాజీ ఎ మ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ప్రత్యేకంగా అచ్చెన్నాయుడును కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా గతంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనంత పురం అర్బన్ స్థానం నుంచి బరిలో దిగితే తాను ముందుండి గెలిపించుకుని వస్తాన ని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభాకర్ చౌదరి ఈ విధంగా ప్రకటన చేసిన తర్వాత కొందరు జనసేన నాయకులు స్పందిస్తూ పవన్‌క ళ్యాణ్ మినహా ఎవరికీ టికెట్టు ఇవ్వవద్దని అర్థమా అని ప్రశ్నించడంతో అదికా స్త అప్పట్లో వివాదమైంది. ఏది ఏమైనా అనంతపురం అర్బన్ స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించాలని తెలుగుదేశం దాదాపు నిర్ణ యం తీసుకోవడంతో పలువురు టికెట్ ఆశించిన టిడిపి అభ్యర్థులకు నోట్లో వెలక్కా య పడినట్లైంది. టిడిపి తరుపున అనంతపురం అర్బన్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరితోపాటు కెఎం.జకీవుల్లా, అడ్వకేట్ ఆ దెన్న, జెఎల్ మురళీధర్, టిడిపి నాయకుడు సుధాకర్‌నాయుడు సతీమణి, మరో టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం కుమారుడు, మరో ఒక ఎన్‌ఆర్ఐ ఆశించారు. ఎవరి ప్రయత్నాలు వారు చేశారు. వీరిలో టిడిపి తరుపున ప్రభాకర్‌చౌదరి పేరు ప్రముఖంగా వినిపించిన విషయం తెలిసిందే.

# 4వ విడత వైఎస్ఆర్ చేయూత లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ - జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాండ నుండి గురువారం అక్క చెల్లెమ్మలకు వరుసగా 4వవిడత వైఎస్ఆర్ చేయూత కింద రాష్ట్ర వ్యాప్త ంగా 26,98,931 మందికి 5,060.49 కోట్ల రూపాయల ఆర్థిక సాయాన్ని బట న్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియా కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి, ఆర్టీసి జోనల్ చైర్‌పర్సన్ మంజుల, ఎడిసిసి బ్యాంకుచైర్మన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, డిఆర్‌డిఎ పిడి నరసిం హారెడ్డి, మెప్మా పిడి నరసింహారెడ్డి, మహిళా లబ్ధిదారులు, తదితరులు పా ల్గొన్నారు. 45 నుండి 60 ఏళ్ల మధ్య వయసు గల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత పథకం కింద ఏటా 18,750 రూపాయలను క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ చేయూత ద్వారా లబ్ధి పొందే డబ్బును ఉప యోగించుకోవడంలో అక్కచెల్లెమ్మలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తూ చిన్న, మధ్య తర హా వ్యాపారాలను నడుపుకోవడానికి మరే ఇతర అవసరాలకు లేదా జీవ నోపాధి కార్యక్రమాలకు ఉపయోగించేకునేందుకు వారికి వెసులుబాటు కల్పిం చడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని సద్వినియోగ ం చేసుకుని మహిళలు ఆర్థికం గా ఎదగాలని సూచించారు. అ నంతరం లబ్ధిదారులకు 22 5.651 కోట్ల మెగా చెక్కును జి ల్లా కలెక్టర్, తదితరులు అం దచేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదా రులు తమ అభిప్రాయాలను తెలియ చేశారు.



మెగా చెక్కు అందచేస్తున్న దృశ్యం

**చాలా సంతోషంగా ఉంది : మాధవి :** వైఎస్ఆర్ చేయూత కింద లబ్ధి పొందడం సంతోషంగా వుందని రుద్రంపేట కాలనీకి చెందిన లబ్ధిదారురాలు మాధవి పేర్కొన్నారు. తనకు ఈ పథకం కింద మొదటి సారి 18,750 రూ పాయల లబ్ధి కలిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియచే శారు.

**నాలుగు విడతలుగా లబ్ధి కలిగింది : హన్నా :** వైఎస్ఆర్ చేయూత పథకం కింద తనకు నాలుగు విడతలుగా లబ్ధి కలిగిందని రుద్రంపేట కాలనీకి చెందిన హన్నా పేర్కొన్నారు. దీంతో ఆమె ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మరో లబ్ధిదారురాలు ముంతాజ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారతకు కృషి చేయాలి

## - ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 7 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం ఏపిజెఎసి, అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబంలో మహిళకు తల్లి సహకారం అవసర మన్నారు. మహిళలు అభివృద్ధికి సాధికారత అవసరమని, ప్రతి ఒక్క మహిళ చక్కగా చదువుకోవాలన్నారు. విద్య అనేది స్వేచ్ఛ ఇస్తుందని ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిం చాలన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్ర్యంగా వుండాలని, ఇందుకోసం కష్టపడి పనిచేయాలన్నారు. మహిళ అభివృద్ధి చెందేందుకు భర్త, కుటుంబసభ్యుల సహకారం అవసరమన్నారు. ఉద్యోగం చేసే మహిళలకు చాలా సవాళ్లు ఎదురవుతాయని అందుకు మహిళలు సిద్ధంగా వుండాలని, చాలా బలంగా నిలబ డాలన్నారు. పిల్లలు, కుటుంబం, పని ఒత్తిడి పరిస్థితులపై ధైర్యంగా ఎదుర్కోవాలని, ప్రతి రోజు కొత్త అంశాలు నేర్చుకోవాల్సి వస్తుందని అందరితో కలిసి మెలిసి వుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళలు సంతోషంగా, ఆరోగ్యంగా వుండాలని వారి కోసం కొంత సమయం కేటాయించుకోవాలని, వారి లక్ష్యాల ను సాధించుకు నేందుకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని మహిళా అధికా రులు ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నివార ణకు కృషి చేయాల న్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వ హించి బాల్య వివాహాల నివారణ అంశంపై చర్చిం చాలని, బాల్య వివా హాలు జరగకుండా అరికట్టాల న్నా రు. బాలికలందరిని ఉన్న తంగా చదివించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ జిల్లా కలెక్టర్‌కు శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అందచేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమ ంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహే శ్వరమ్మ, మెప్మా పిడి వేణుగోపాల్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఎల్‌డిఒ ఓబులమ్మ, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా ఉపాధి కల్ప నాధికారి కళ్యాణి, అమరావతి ఏపిజెఏసి ఉమెన్ వింగ్ చైర్‌పర్సన్ సురేఖరావు, జనరల్ సెక్రటరీ కృష్ణవేణి, ట్రెజరర్ నీరజాక్షి, అమరావతి ఏపిజెఏసి మెన్స్ వింగ్ చైర్మన్ దివాకర్‌రావు, జనరల్ సెక్రటరీ పిఎస్ ఖాన్, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమను అందచేస్తున్న దృశ్యం

# పాముదుర్తి కుటుంబానికి ఎదురొడ్డి

( మొదటి పేజీ తరువాయి ) నారా లోకేష్ పుట్టపర్తి నియోజకవర్గంలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో ఆయన తనదైన పాత్ర పోషించారు. పుట్టపర్తి నియోజక వర్గంలోని యువగళంపాదయాత్రం ప్రవేశించిన సందర్భంలో స్వాగతం పలుకుతూ అనేక ఫ్లేక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు పలు వాహనాల్లో తన అనుచర గణంతో వెళ్ళి ఘనంగా స్వాగతం పలికినట్లు ఆయన తెలియ జేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జాతీ య అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రాజెక్టులను సందర్శించిన సందర్భం లోను, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ వైజాగ్‌లో నిర్వహించిన యువగళం ముగింపు సభకు, బస్సు యాత్రకు తన అనుచర గణంతో వెళ్ళడంతో పాటు పార్టీ అభ్యున్నతికి తన వంతు పాత్ర పోషిస్తున్నానన్నారు. పుట్టపర్తి నియో జకవర్గంలోని బుక్కపట్నం రామాలయం అభివృద్ధికిగాను ఒక లక్ష విరాళాన్ని అందించడం, ఓబుళదేవర చెరువు గ్రామంలో రాయల విగ్రహం ఏర్పాటుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించానన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంకు బలిజ సమాజిక వర్గంకు చెందని ఓటర్లు అత్యధికంగా ఉన్నారని, పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు తమ సామాజిక వర్గానికి పార్టీలో తగిన రాజకీయ ప్రాధాన్యత లభించడం లేదని అధిష్టానం దృష్టి సారించి ఇప్పుడైన బలిజ సామాజిక వర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే పుట్టపర్తి నియోజ కవర్గం నుండి పోటీ చేసేందుకు సంసిద్ధమంటున్నారు. 8వ తేది శుక్రవారం రోజున కొత్తచెరువులో యువనేత పార్టీ జాతీయకార్యదర్శి అయిన నారా లోకేష్ చేపట్టిన శంఖా రావం సభకు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రికావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింద న్నారు. భావితరాల భవిష్యత్తు బాగుండా లంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాల్సి అవసరం ఎంతైనా ఉంద న్నారు.

# విద్యార్థులను పాస్ చేయించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించండి

## ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లకు జేడీ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షల్లో విద్యార్థులను పాస్ చేయించి వారిని క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మదుసూధన్‌రావు వార్డెన్లను ఆదేశించారు. గురువారం నగరంలోని పెన్నార్ భవన్‌లోని సిపివో ఆఫీసులో జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లతో జేడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ....ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని, మరొక వైపు టెన్త్, ఇంటర్, పరీక్షలు జరుగుతున్నాయని, విద్యార్థులు ఎక్కువ సమయం హాస్టల్స్‌లోనే ఉంటారని, అందువలన వార్డెన్లు కూడా ఎక్కువ సేపు హాస్టల్లోనే ఉండాలన్నారు. తాజాగా జరిగిన ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులను పరిశీలించి, మరిన్ని మార్కులు సాధించడానికి ప్రయత్నం చేసేలా విద్యార్థులను ప్రోత్సాహించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎదుట వాళ్లను అర్థం చేసుకొని మాట్లాడాలన్నారు. అందుకోసమే వార్డెన్లకు బీఈడీ అర్హత పెట్టారన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను భుజం తట్టి ప్రోత్సాహించాల న్నారు. చాలా ఏళ్ల మన దగ్గర ఉన్న పిల్లలను పరీక్షల్లో పాస్ చేయించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పరీక్షలు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు చెప్పాలన్నారు. విద్యార్థులు హాస్టల్స్ నుంచి భయటకు వెళ్ళినప్పుడు తిరిగి జాగ్రత్తగా వచ్చేలా చూసుకోవాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. 8,9 తరగతులలోనే విద్యార్థుల చదువుపై దృష్టి పెడితే వారు పదో తరగతికి వచ్చి నప్పుడు ఎలాంటి టెన్షన్ పడాల్సిన అవసరం ఉండదన్నారు. విద్యా సంవత్సరం ముగిసే వరకు ఏ హాస్టల్లోనూ ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం వండి పెట్టాలని ఆదేశించారు. వచ్చే 2024-25 నూతన విద్యా సంవత్సరంలో అన్ని హాస్టల్స్‌లో వంద శాతం అడ్మిషన్లు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే జేవీడీ, తదితర అం శాలపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, కళ్యాణదుర్గం ఏఎస్‌డ బ్ల్యూవోఓ దామోదర్‌రెడ్డి, ఉరవకొండ ఏఎస్‌డ బ్ల్యూవో రామ్మోహన్, తాడిపత్రి ఏఎస్‌డ బ్ల్యూవో ఫక్కీరయ్య, వార్డెన్లు, జిల్లా కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేడీ మదుసూధన్‌రావు

# వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు క్రిస్టియన్,మైనార్టీల సంక్షేమానికి పాటుపడాలి.... ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:

అనంత జిల్లా నూతన వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అనంత జిల్లా గుత్తికి చెందిన సీనియర్ పాస్టర్ వై.పి.బాబు గురువారం అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మర్యాదపుర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్ఛాం అందజేసి ధన్యవాదములు తెలియాజేశారు.ఈ సందర్బంగా వై.పి బాబు మాట్లాడుతూ అనంత జిల్లా వైఎస్సాఆర్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎంపికకు సహకరించిన అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మర్యాదపుర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్ఛాం అందజేసి ధన్యవాదములు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంత జిల్లా క్రిస్టియన్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా వై.పి.బాబునుస్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.జాన్సన్ ప్రతిపాధించడంతో ఆయన ప్రతిపాధన మేరకు పార్టీ అధ్యక్షులు సిఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఎంపిక చేయడం చాలా సంతోషమన్నారు. నూతన అధ్యక్షులు జిల్లాలోని క్రిస్టియన్, మైనార్టీల సమస్యలను ఎప్పటికీ అప్పుడు స్టేట్ కమిటీ,సిఎం జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుక పోయి వారి సంక్షేమంతో పాటు పార్టీ అభి వృద్ధి కృషి చేయాలని నూతన అ ధ్యక్షునికి తెలియ జేయడంతో నేను వైఎస్సాఆర్‌సిపి అభివృద్ధి కోసం నేను శక్తివంచన లేకుండా పని చేసిన సేవాలను స్టేట్ అధ్యక్షులు, పార్టీ అధిష్టనం గురించి నా మీద నమ్మ కంతో నన్ను అనంత జిల్లా వైఎస్సా ర్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్య క్షులుగా ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత జిల్లాలోని క్రిస్టియన్ ,మైనార్టీల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకపోయి అనంత జిల్లాలోని క్రిస్టి యన్, మైనార్టీల,దైవసేవాకులను, ప్రజలను కలుపుకుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.



ఎమ్మెల్యే అనంతకు పుష్పగుచ్ఛాం అందజేస్తున్న వైఎస్సార్‌సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు వై.పి.బాబు.

# పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

అనంతపురం, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక అనంతపురం రుద్రం పేట పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రీఇన్ ఫోర్జ్ 2 కె 24 పేరిట రెండు రోజుల అంతర్జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ డా.బి.మురళీమోహన్ ఇన్‌చార్జ్ ఎస్ఈ పంచాయితీ రాజ్ శాఖ సత్యసాయి జిల్లా విచ్చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో వైజ్ఞానిక అభిలాషను, అన్వేషణా దృక్పథాన్ని పెంపొంది ంచుటకు, సృజనాత్మకత పెంపొందిం చుకోవడానికి ఇలాంటి సదస్సులు ఎంతో దోహపదడుతాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా నవ నూతన యువ మేదస్సును కళాశాలలు ప్రోత్సహించాలని, నిర్మాణ, వ్యవసాయ, ఆటో మొబైల్స్, పారిశ్రామిక, రవాణా ఇలా ఎన్నో రంగాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు-వి ద్యార్థి దశలోనే ఎందుకు అన్న ప్రశ్న వేసుకోవటం వల్ల జనించిన నూతన ఆవిష్కరణలేనని, వాటి వల్ల నేడు మనకు ఎన్నో సౌకర్యాలు సమకూరుతాయని తెలిపారు. కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకొని భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గట్టు శాస్త్ర సాంకేతికతను కొత్త పుంతలు తొక్కించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా కాంక్రీట్ టెక్నాలజీ, బిల్డింగ్ మెటీరియల్స్ మొదలగు అంశాలపై పేపర్ ప్రజంటేషన్లు, సాంకేతిక క్విజ్, 2డి డ్రాఫ్టింగ్, వాయు కాలుష్యం, సివిల్ నిర్మాణ రంగంలో అధునాథన సాంకేతికత మీద పోస్టర్ ప్రజంటేషన్లు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి కె.శ్రీకాంత్‌రెడ్డి, పివికెకె ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్‌బాబు, సివిల్ విభాగాధిపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని యూత్‌రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి పాల్గొని, స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో పాల్గన్న అధ్యాపకు లను, విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు. రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ.. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనడం వల్ల సమాజానికి సేవచే సిన వారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ శంకర్‌గౌడ్ విద్యార్థులను ఉత్తేజపరుస్తూ సర్టిఫికె ట్లను అందజేశారు. మెడికల్ ఆఫీస్ డా.శంకర్‌గౌడ్, విద్యార్థులను గమనిస్తూ, బ్లడ్‌బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అధ్యాపకులు ఎన్.వెంకటనారాయణ జి.డబ్ల్యూ ప్రసాద్, ఎన్‌వైకె ఆఫీసర్ శ్రీనివాసులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, ఎన్‌సిసి ఆఫీ సర్లు, పిజిలు, విద్యార్థిని, విద్యార్థులు, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల తరపున 52 యూనిట్లను ఐఆర్‌సిఎస్ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు.



రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

## కలిసికట్టుగా ముందుకెళ్తాం.. విజయాన్ని చేరుకుందాం - టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

పామిడి, మార్చి 07 ప్రభాతవార్త

ప్రజలంతా చంద్రబాబు నాయుడు పక్షాన ఉన్నారని మనమంతా కలిసికట్టుగా ముందుకెళ్తే టిడిపి విజయం సాధిస్తుందని భవిష్యత్తు మనదేనని ఆపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రేణులకు భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి పేరుతో జిల్లాలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి కళ్యాణధుర్గంలో పర్యటించి గుత్తికి వెళ్తుండగా పామిడి జాతీయరహదారిలో గుంతకల్లు ఇన్‌చార్జ్, మాజీ ఎమె ్మల్యే జితేంద్రగౌడ్ ఆయన కుమారుడు యువ నాయకులు ధర్మతేజగౌడ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘనస్వాగతం పలుకగా అక్కడున్న వందలమంది కార్యకర్తలకు విజయకే తనాన్ని చూపిస్తూ అభివా దం చేసిన ఆమె కొద్దిసేపు శ్రేణులు ప్రజలతో ముచ్చటించారు. ప్రజలకో సమే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని తెలియజేస్తూ రాష్ట్రాభివృద్ది ప్రజా సంక్షేమానికి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుతో ఊపిరి ఆగిపోయిన వారి కుటుంబాల ను పరామర్శిస్తూ ఆర్థిక సహాయాన్ని అందిస్తూనే అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నామని తెలియజేశారు. వైసీపీ పాలనలో ప్రజలు నిర్లక్ష్యానికి గుర య్యారని ధగాపడ్డ ప్రజలకు టిడిపి గ్యారెంటీ ఇస్తుందని తద్వార వారి భవి ష్యత్తును చంద్రబాబునాయుడు మార్చబోతున్నారని నారా భువనేశ్వరి వెల్లడించారు.



టిడిపి శ్రేణులకు అభివాదం చేస్తున్న నారా భువనేశ్వరి

## మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మార్చి 8వ తేది నుంచి 3 రోజులు సెలవులు ఉండటం వలన 07న మహిళా దినోత్స వాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్యారామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల మాతృ మూర్తులు పాల్గొ న్నారు. పాఠశాల యాజమాన్యం మహిళల గొప్పతనాన్ని, ఓర్పుని, ఔదర్యా న్ని, సృష్టికి మూలం స్త్రీ అంటూ ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఆటల పోటీలు, మ్యూజికల్‌చైర్స్, సృజనాత్మకతతో కూడిన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చి, కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంచుకొని ఎంతో కనుల విందుగా ఈ కార్యక్రమాన్ని ముగించారు.



మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్ల పంపిణీ

అనంతపురం కల్చరల్, మార్చి 7 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు విద్యార్థులకు పరీక్ష కిట్లను గురువారం అందజే శారు. అనంతపురం నగరంలోని 1వ రోడ్డులోని శారద మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో చదు వుతున్న 269 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు దాతలు రమణకుమార్, షేక్‌వలి బాషా, భారతి, జి.విజయ్‌కుమార్, జి.అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్న తరుణంలో ప్రతి బాలిక కూడా ఉన్నత చదువులు చదివి సమాజ నిర్మాణంలో తమదైన ముద్రను వేయగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రుల, గురువుల కీర్తి ప్రతిష్టలు పెంచాలని, ఇష్టపడి చదవాలని మన ఆదరణ సేవా సమాజ్‌ట్రస్ట్ తరపున విద్యార్థులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తాడిమర్రి లాల్‌బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్, ట్రెజరర్ షకీలుద్దీన్, హెచ్‌ఎం రమాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష సమాగ్రిని అందజేస్తున్న ట్రస్టు సభ్యులు, దాతలు

## శ్రీసాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకరరావు అధ్యక్షత వహించాగా, విశిష్ట అతిథులుగా డా.కె. నిర్మలమ్మ, కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్, ప్రస్తుత కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.నిర్మల మాట్లాడుతూ.. మహిళలు శతాబ్దాలుగా ఎన్నో ఉ ద్యమాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు. మహిళల హక్కులతోపాటు విధులను కూడా గుర్తించాలని కూడా పేర్కొన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.దేవకీమణి మాట్లాడారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా ఎం.మధుస్మిత వ్యవహరించారు. సి.సరిత, వి.సుకన్య, కె.పుణ్యవతి, ఇ.లక్ష్మికుమారి, వి.ఫైరోజా, కె.శారద, ఆర్.శాంతి, జి.రేష్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కె.నిర్మల

## అయ్యంకి వెంకటరమణయ్య వర్ధంతి

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత అయ్యంకి వెంకట రమణయ్య వర్ధంతి నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ఎల్ఎం ఉమామోహ న్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, అయ్యంకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు ఉమా మాట్లాడుతూ.. అయ్యంకి పత్రిక సంపా దకుడుగా, గ్రంథాలయ ఉద్య పితామహుడుగా, గ్రంథాలయ సర్వస్వం సంపాదకుడుగా గ్రంథాలయంకు ఎంతో కృషి చేశాడు. గురువారం ఆయనకు నివాళులు అర్పించడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఇంతియాజ్ అహ్మద్, కావేరి సరస్వతి, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# మహిమాన్విత ప్రస్థానం శ్రీ బోగేశ్వరస్వామి ఆలయం

## - కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారం శ్రీ భోగేశ్వరస్వామి
## - నేడు శ్రీ బోగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

పామిడి, మార్చి 07 ప్రభాతవార్త

జిల్లాలోనే అతిపెద్ద శివలింగం పామిడి బోగేశ్వరస్వామి దేవాలయంలో నిత్యపూజలు అందుకుంటుంది. కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా శ్రీ బోగేశ్వరుడుకి పేరు. పామిడి, జిల్లా నలుమూల నుండి పెద్దఎత్తున భక్తు లు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేయిస్తుంటారు.

**శ్రీ బోగేశ్వరస్వామి మహిమలు :** ఆలయంలోని మూలవిరాట్ శ్రీ బోగేశ్వరస్వామి అనేక మహిమలను కనబరిచినట్లు భక్తులు చెబుతుంటారు. భక్తిభావంతో స్వామి వారిని దర్శించుకుంటే కుష్టురోగం నయం అవుతుందని, పిల్లలు లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఎటువంటి క్లిష్ట సమస్యలు ఎదురైనా శ్రీ భోగేశ్వరస్వామిని దర్శించుకుని పూజిస్తే సమస్యలు తీరిపోతాయన్నది స్వామిపై భక్తులకు ఉన్నటువంటి నమ్మకానికి నిదర్శనం. శ్రీ భోగేశ్వరస్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకున్న ప్రతిఒక్కరి హృదయంలో స్వామి కొలువై ఉంటారని పూర్వీకులు చెబుతుంటారు. ప్రతిఏటా శివరాత్రి ఉత్సవాలకు వేలాదిమ ంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఆలయలంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. మాఘమాసంలో వేకువజామున ఒక్కపూట మాత్రమే పూజ జరుగుతుంది. శివరాత్రి పర్వదినాన ఐదుసార్లు అభిషేకార్చనలను జరుపుతారు. అదేరోజున రాత్రి మహాదేవుని ఉత్సవ విగ్రహం ఉన్నటువంటి శకటాన్ని రకరకాల పూలతో అలంకరించి విద్యుత్ దీపాల వెలుగులో పట్టణ ప్రదాన వీదులగుండా ఊరేగిస్తారు. భక్తులు, భజన మండలి సభ్యులు భక్తి గీతాలను ఆలపిస్తూ వేకువజాము వరకూ జాగరణ చేస్తారు. రోగగ్రస్థులు ఆలయంలో పూజలు చేస్తే స్వస్థత చేకూరుతుందని ప్రజల ప్రగాఢ నమ్మకం.

**ఆలయ చరిత్ర :** శ్రీ బోగేశ్వరస్వామి దేవాలయాలనికి విశేష చరిత్ర వుంది. విజయనగర సామ్రాజ్యం అనంతరం 1657లో సామంతరాజు పరమేశ్వర ఆలయాన్ని నిర ్మంచినట్లు ఇక్కడి శిలాఫలకం ద్వార తెలుస్తోంది. తన బార్య బోగవతి ద్వార ఆ రాజు శ్రీ బోగేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు ఆదారాలు ఉన్నాయి. ఆలయం ప్రక్కనే ఉన్నటువంటి గ్రామాన్ని బోగపట్టణం అని పిలిచేవారు. తదనంతరం శేషగ్రందిపురంగా మారింది. గతంలో పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తుండటం ద్వార ఇరువైపులా ఉన్నటువంటి ప్రాంతాలకు రాకపోకలు సాగించటానికి తీవ్ర అంతరాయం కలిగేది. పెన్నానదిని దాటి వెళ్ళేందుకు వీలుగా ఆయల ప్రాంగనం నుండి పెన్నానది ఆవలి ఒడ్డునున్న సత్రం వరకూ భూగర్భమార్గాన్ని నిర్మించగా కాలక్రమంలో ఆమార్గం మూసుకుపోయింది. పెన్నానదికు వరదలు వచ్చినప్పుడు ఈమార్గం గుండా రాకపోకలు జరిగేవని తెలుస్తోంది. విజయ నగర సామ్రాజ్యం పతనం అనంతరం ముస్లింల దండయాత్ర నేపద్యంలో హిందూ దేవాలయాలు శిల్పకళను రక్షించుకోవాల్సిన బా ధ్యత అందరిపై పడింది. హళేబీడు (కర్ణాటక) గ్రామ స్థులు అక్కడి ఆలయాలతో పాటు గ్రామాన్ని మట్టిలో కప్పివేయగా పురావస్తుశాఖ వారు హళేబీడును తవ్వకాలు జరిపి వెలికి తీశారు. అదేవిధంగా పామిడిని కూడా మట్టి ఇసుకతో కప్పివేయటంతో ఆలయం ఆనవాళ్ళు లేకుండా గ్రామం సైతం కనుమరుగైంది.

**పామిడికి ఆపేరేలా వచ్చింది :** పెన్నానది పక్కనే వున్న క్షేత్రపాలకొండ(శింగరప్పకొండ)కు సమీపంలోని ఓ గ్రామమే పామిడి. ఈకొండను ఆనుకుని వున్న గ్రామాన్ని క్షేత్రపాలకొండ పట్నం అనే పేరుతో పిలుస్తుండేవారు. ఆ గ్రామంలోని ఓ కాపు కులస్థునికి ఆవుల మంద ఉండేది. ఆవుల మందను క్షేత్రపాలకొండ పట్నంకు ఈశాన్యం రెండు కిలోమీటర్ల దూరంలో (ప్రస్తుత శ్రీ బోగేశ్వరస్వామి ఆలయం వున్న ప్రాంతం) చుట్టూ అడవులు ఉండటం కారణంగా అక్కడ ఆవులను మేతకు వదులుతుండేవారు. ఆవుల మంద నిత్యం అడవులకు పోయివస్తుండగా కొంతకాలానికి మందలోని ఒక ఆవు పెన్నానది ఒడ్డున ఒక పుట్టమీద నిలుచుని పాలు ఇస్తున్న విషయాన్ని గమనించిన కాపరి సమాచారాన్ని గ్రామస్థులకు తెలుపగా జనం తండోపత ండాలుగా పుట్ట వద్దకు చేరుకున్నారు. పుట్టను ఓ పాము ముడి వేసుకుని వుండటం గమనించిన గ్రామస్థులు పామును తొలగించి అక్కడ తవ్వకాన్ని జరుపగా అద్భుతమైన ఆలయ గోపురం గోచరించింది. మట్టిని క్రమంగా తొలగించగా ఎకరా విస్తీర్ణంలో ఉన్నటువంటి ఆలయం బయట పడింది. ఆలయంలోని మూలవిరాట్ శివలింగం నాలుగు అడుగుల ఎత్తుతో పానపట్టం ఆరు అడుగుల ఎత్తుతో చూడగానే భక్తిభావం కలిగే విదంగా గోచరించాయి. అప్పటినుండి గ్రామస్థులు అక్కడే స్థిరపడ్డారు. గ్రామానికి పేరు లేకపోవటంతో పుట్టకు పాము ముడి వేసుకున్న ప్రాంతం కావటంతో కాలక్రమంలో పాముముడిగా, పమిడిగా, పామిడిగా రూపాంతరం చెందింది.



.శ్రీ బోగేశ్వరస్వామి దేవాలయం.



శ్రీ బోగేశ్వర స్వామి మూల విరాట్

# ఎన్నికల నిర్వాహణ కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి - ఎన్నికల అధికారి వెన్నెల శీను

శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన పత్రికా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శింగనమల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు రెవెన్యూ మం దలాల పరిధిలో మొత్తం 293 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ బూ తులకు 293 బూత్ లెవెల్ అధికారి నియామకం జరిగింది. బిఎల్‌ఓలందరూ పూర్తి స్థాయిలోపని చేస్తున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదరు వివరాలను తెలుపుతూ.. పెయింట్ వేయించి సెక్టారు ఆఫీసర్ల వివరాలను రాయించ డంజరిగింది. 32 మంది గెజిటెడ్ హోదా ఉన్న అధికారులను సెక్టారు ఆఫీసర్లుగా నియమించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. 32 మంది రూట్ ఆఫీసర్లను కూడా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,44,913 మంది ఉన్నారు. వారిలో పురుషులు 1,21,731 మంది స్త్రీలు 1,23,154 మంది, థర్డ్ జెండర్ 28 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పా టు చేయడం జరిగిందని, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం గా జెఎన్‌టియు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను ప్రతిపాది ంచడం జరిగిందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆరు మండలాల్లో మొబైల్ వ్యాన్ తిరిగి ప్రజలకు డెమో ఇఎంఎస్‌తో అవగాహన కల్పించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద నామినీ క్లేచర్ రాయి ంచడం పూర్తి చేశామన్నారు. 85 సంవత్సరాలు బయస్సు దాటి మంచాన ఉంటూ కదల్లేని స్థితిలో ఉన్నవారికి హోం ఓటింగ్ సదుపాయంపై ప్రస్తుతం ఉన్న నిబంధనలపై అవగాహన కల్పించారు. సిఆర్‌పిసి 110 కింద నమోదైన 78 బైండోవర్ కేసులను సమీక్షించినట్లు తెలిపారు. క్రిటికల్ లొకేషన్లను గుర్తించి వీడియో గ్రఫీ, వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల ద్వారా పర్యవేక్షణ చేస్తామన్నారు. అర్హులైన 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా ఓ టరుగా నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసము ద్రం, శింగనమల, నార్పల, పుట్లూరు, యల్లనూరు, గార్లదిన్నె తహశీల్దారులు, శింగనమల డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, ఇడిటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి వెన్నెల శీను

# జనసేనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసిపి కక్ష సాధింపు

## - జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జనసేన, టిడిపి కూటమిని ఎదుర్కోలేక వైసిపి కక్ష సాధింపులకు పాల్పడుతోందని జనసేన పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు జయమ్మ, జనసేన మైనార్టీ నాయకులు ఎన్.నజీర్ పేర్కొన్నారు. మంగళగిరిలో జనసేన సిబ్బంది నివసించే అపార్ట్‌మెంట్లకు వెళ్లిన పోలీసులు భయభ్రాంతులకు గురిచేసేవిధంగా గదులను తనిఖీ చేయడం, ఏయే గదిలో ఎవరుంటారని విచారణ పేరిట దురుసుగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. పోలీసులు చట్టాన్ని లోబడి పనిచేయాలని కానీ తాడేపల్లి ప్యాలెస్ తొత్తులుగా వ్యవహరిస్తే భవిష్యత్తులో మూల్యం తప్పదని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఓటమిని ముందుగానే ఊహించిన జగన్ మోహన్‌రెడ్డి అభద్రత భావంతో జనసేన నాయకులు, కార్యకర్తలను భయాందోళనకు గురిచేయాలని కలలు కంటున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఉడత ఊపులకు పోలీసులను అడ్డుపెట్టుకుని చేసే తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తేలేదన్నారు. వైసిపి కండువా కప్పుకుంటున్నట్టుగా వ్యవహరిస్తున్న పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవా లని లేని పక్షంలో న్యాయ స్థానా లను ఆశ్రయిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంక టేష్, రోళ్ల భాస్కర్, హుస్సేన్, దరాజ్ బాష, నగర కార్యదర్శులు అంజి, ఆకుల అశోక్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, నాయకులు హిద్దూ, విజయ్‌రాయల్, హరి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు

## పరిశోధనతో విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి



ఎలక్ట్రానిక్ గాలా నిర్వహిస్తున్న దృశ్యం



జెఎన్‌టియు ఈసిఈ విభాగాధిపతిని సన్మానిస్తున్న దృశ్యం

రాప్తాడు, మార్చి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని హంపాపురం సమీపాన ఉన్న ఎస్‌విఐటి కళాశాలలో ఈసీఈ విభాగాధిపతి రంజితా దేవి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన జాతీయ సాంకేతిక సదస్సు ఎలక్ట్రానిక్స్ గాలా గురువారం ముగిసింది అని కళాశాల కరస్పాండెంట్ విబిఆర్ శర్మ కళాశాల వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి, కళాశాల చైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెఎన్‌టియుఏ ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జి.మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిశోధనలతోనే విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎంపిడి వెన్నపూస రవికాంత్‌రెడ్డి, సిఈఓ ఎం ఆనంద్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ టి.విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎలక్ట్రానిక్స్ గాలా ఘనంగా రెండు రోజులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలలల నుంచి మూడు వందల మంది విద్యార్థులు, వివిధ పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకి ముఖ్యంగా అతిథుల చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి టి.రంజిత దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే విజయబాహుట

### - నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు



మహిళతో మాట్లాడుతున్న దృశ్యం



మహిళతో మాట్లాడుతున్న ఎం.వీరాంజినేయులు

శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు గురువారం నియోజ కవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం బూదేడు, ఎర్రగుంట్ల, ముకు ందాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ యోగ క్షేమాలు తెలుసుకుంటూ సం క్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరాతీశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకా పా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవాలని అభ్యర్థి ంచారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రేజలు సంతోషంగా ఉన్నారని, జగనన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని నాయకులను, కార్యకర్తలను సమాలోచన చేసుకుంటూ అండగా ఉంటానన్నారు. సంక్షేమ సారధి వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్య మంత్రిని చేసే విధంగా అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైపీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హంపాపురం వాలెంటీరు కళ్యాణి సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయి - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి





నివాలులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి శాంతమ్మ

రాప్తాడు, మార్చి 7 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వారం రోజులుగా మృ తు వ్యుతో పోరాడి కన్ను మూసిన కళ్యాణి మృతదేహానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, హిందూ పురం పార్లమెంట్ సమ న్వయ కర్త బోయ శాంతమ్మలు గురువారం సందరిర్శంచి నివాళులు అర్పించారు. రాప్తాడు మండలంలో సేవావజ్ర అవార్డు అందుకున్న ఏకైక వాలెంటీరు హంపాపురం గ్రామానికి చెందిన కళ్యాణి ఇలా అకాల మరణం పొందడం బాధాకరం అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వాపోయారు. వారం రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ గురువారం అనంతపురం సర్వజన ఆసుపత్రిలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు అక్కడకు చేరుకుని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణి రోడ్డు ప్రమాదానికి గురై బెంగుళూరులోని సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోందనే సమాచారంగ్రామస్తులు, నాయకుల ద్వారా తెలుసుకుని వెంటనే సిఎంఓ కా ర్యాలయం దృష్టికి తీసుకెళ్లానన్నారు. ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే స్పందించి కళ్యాణి వైద్య చికిత్సల ఖర్చుల కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. దురదృష్ట వశాత్తు కోలుకోని కళ్యాణి మృతి చెందడం బాధాకరం అన్నారు. వాలెంటీరుగా ఆమె అందించిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయన్నారు. సేవా గుణంతో మంచి పేరు తెచ్చుకున్న కళ్యాణి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని కోరుకుంటున్నా. ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపాలని వేడుకుంటున్నానన్నారు.

మాచో హీరో గోపీచంద్ తాజా చిత్రం భీమా... ఎ.హర్ష దర్శకత్వం వహిస్తునానసరు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు.. ప్రియాభవానీశంకర్, మాళవిక శర్మ, హీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం మార్చి 8న, మహాశివరాత్రి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు ఎ.హర్ష మీడియాతో మాట్లాడారు..

# 'భీమా' అందరినీ అలరించేలా ఉంటుంది

**'భీమా' ప్రాజెక్టుతో తెలుగులోదర్శకుడిగా పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది? ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

నేను బెంగళూరులో పుట్టిపెరిగాను.. ఇప్పటి వరకు అన్నీ కన్నడ సినిమాలే చేశాను. రాధామోహన్ గారి నిర్మాణంలో వచ్చిన బెంగాల్ టైగర్ సినిమాలో రెండు పాటలకు కొరియోగ్రఫీచేశాను.. ఇపుడు వారి బ్యానర్‌లనే భీమా తెలుగులోదర్శకుడిగా పరిచయంకావటం ఆనందంగా ఉంది.. కోవిడ్ సమయంలో ఈచిత్ర సహనిర్మాత శ్రీధర్ గారు కాల్ చేశారు.. ఆయనే గోపీచంద్ గారితో పరిచయం చేయించారు.. గోపీ చంద్‌గారికి ఓ కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. ఆయన ఎలాం టి కథను కోరుకుంటున్నారో అర్థమైంది.. ఓ ఎనిమిది నెలల గ్యాప్ తీసుకుని భీమా కథను చెప్పాను.. దాదాను స్క్రీన్‌ప్లేతో సహా నేరేట్ చేశాను. కథ, నాన్ లీనియర్ స్క్రీన్‌ప్లే , ఎమోషన్స్ అన్నీ ఆయనకు నచ్చాయి. అలా భీమా మొదలైంది.

**ఈ కథను గోపీచంద్‌కే చెప్పాలని అన్పించటానికి కారణం?**

గోపీచంద్‌గారు వండర్‌ఫుల్ ఆర్టిస్టు.. చాలా మంచి పెర్ఫార్మర్.. ఆయన సినిమాలన్నీ చూశా.. తనకి యూనిక్ బాడీ లాంగ్వేజ్ ఉంది. భీమా పాత్ర ఆయనకే అద్భుతంగా ఉంటుంది.. ఆయన చాలా మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి.. చాలా పాజిటివ్‌గా ఎపుడూ నవ్వు తూనే ఉంటారు. భీమా పాత్రను ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.. అవుట్‌పుట్‌పై సినిమా యూనిట్ అంతా చాలా ఆనందంగా ఉంది.



**ట్రైలర్ చూశాక అఖండతో పోలిక తెచ్చారు? దీని గురించి?**

లేదండీ.. అఖండకు భీమాకు సంబంధం లేదు. అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం తప్పితే వారు సినిమాలో కీలకం కాదు.

**ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ గురించి?**

ప్రియాభవానీ శంకర్ చాలా చక్కని పాత్ర పోషించింది. నా ఫేవరేట్ క్యారెక్టర్. మాళవిక శర్మ పాత్ర కూడ ఆకట్టుకునేలా ఉంటుంది.

**నిర్మాత రాధామోహన్ గురించి?**

రాధామోహన్‌గారు చాలా పాషన్‌ఉన్న నిర్మాత... సినిమాను అండర్‌స్టాండ్ చేసుకునే నిర్మాత. సినిమాకు కావాల్సిన ప్రతిది సమకూర్చారు. అద్భుతమైన క్వాలిటీతో సినిమాను నిర్మించారు.

**భీమా శివరాత్రికి రావటం ముందే ప్లాన్ చేశారా?**

నిజంగా ఇది మిరాకిల్.. మహాశివరాత్రికి రావాలని ప్రత్యేకంగా ప్లాన్ చేసుకోలేదు.. ఈసినిమా ఆరంభం, ముగింపుశివునితో ఉంటుంది.. హీరోఎద్దుపై వస్తారు.. ఇది కూడ ప్లాన్ చేయలేదు.. హీరో మొదటి డైలాగ్ కూడ శివుని మీద ఉంటుంది.. ఇదంతా శివుని ఆజ్ఞ అని భావిస్తున్నాను.

# 'వెయ్ దరువెయ్' టీజర్ లాంచ్



సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరో, హీరోయిన్లుగా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దేవరాజు పోతూరు నిర్మించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీ నారాయణ పోతూరు సమర్పణలో వస్తున్న ఈ మూవీకి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధనయతలను నవీన్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్‌ను తాజాగా నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తక్కువ టైంలో దేవరాజ్ గారు, దర్శకుడు నవీన్‌రెడ్డి గారు ఈచిత్రాన్ని గొప్పగా తీశారన్నారు.. సాయిరామ్ శంర్ నాకుబ్రదల్ లాంటి వారన్నారు. అతని ఫుల్ ఎనర్జీని ఈచిత్రంలో చూడబోతు న్నారని తెలిపారు. పాటలు, లిరిక్స్ బాగున్నాయని తెలిపారు.. ఈసినిమాలో కామారెడ్డి నుంచి హీరో వస్తాడని కానీ కామారెడ్డి నుంచి హీరోలే వస్తారని కేవీఆర్‌గారు నిరూపించారని అన్నారు. మార్చి 15న ఈచిత్రంరాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కేవీ రమణారెడ్డి, నిర్మాత దేవరాజ్, డైరెక్టర్ నవీన్‌రెడ్డి, సాయి రామ్‌శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్, సత్యం రాజేష్, ప్రభాస్ శీను ప్రసంగించారు.




# 'రోటి కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

ప్రముఖ నిర్మాత, లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్... హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈ చిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు.. ఈచిత్రానికి సంబంధించిన ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచిస్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, కథను నమ్మి, ఎమోషనల్‌గా ఫీల్ అయి చేసిన సినిమా అన్నారు. నేను మొద ట్నుంచి కంటెంట్‌ను నమ్మి సినిమాలు చేస్తూ వచ్చానని తెలిపారు.. ప్రేక్షకులు కూడా నాకు అన్ని విధాలా సపోర్ట్ చేశారని తెలిపారు. ఈ కథను కూడ కష్టపడి ఇష్టపడి , నమ్మి చేస్తున్న సినిమా అన్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని ఆయనతెలిపారు. తప్పకుండా జనాధరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, దర్శకుడిని కావాలన్న నా 15 ఏళ్ల కల నాకు ఈసినిమాతో తీరిందన్నారు. ఈసినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. టీం అంతా సహకరించినట్టు తెలిపారు. అన్ని రకాల ఎమో షన్స్ ఇందులో ఉంటాయన్నారు.అన్నివర్గాల వారికి నచ్చు తుందని హీరోల్లో ఒకరైన హర్ష తెలిపారు. తమ మీద నమ్మకం ఉంచి చిత్రంలో నటించే అవకాశం ఇచ్చినందుకు దర్శక,నిర్మాతలకు థాంక్స్ అని తరుణ్, సుప్రజ్‌లు తెలిపారు.



# 'ప్రసన్న వదనం' బ్లాక్ బస్టర్ అయ్యే సినిమా: సుహాస

యంగ్ టాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందుతున్న సస్పెన్స్‌థ్రిల్లర్ ప్రసన్న వదనం.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్దఅసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వైకె దర్శకత్వం వహించారు. జెఎస్‌మణికంఠ టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాదాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లు మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు సాయి రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.టీజర్ అద్భుతంగా ఉందన్నారు. కథలోని పాయింట్ అదిరిపోయేలా ఉందన్నారు. టీజర్ చాలా నచ్చిందన్నారు.ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. సుహాస్ మాట్లాడుతూ, సినిమాచాలా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు అర్జున్‌కు ధన్యవాదాలు అని చెప్పారు. దర్శకుడు అర్జున్, హీరోయిన్ రాశిసింగ్, నిర్మాతలు మాట్లాడారు.



# 'విశాలాక్షి' ప్రారంభం



కేతిక హన్మయశ్రీ సమర్పణలో యుకె ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, ఆయూషి పటేల్, అనుశ్రీ లీడ్‌రోల్స్ లో పవన్‌శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు.. పల్లపు ఉదయ్ కుమార్ నిర్మిస్తున్న చిత్రం విశాలాక్షి... తాజాగా ప్రసాద్ ల్యాబ్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో ఈచిత్రం ప్రారంభమైంది.. దర్శకుల సంఘం అధ్య క్షుడు వీరశంకర్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ ఇచ్చారు. దర్శక, నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ కెమెరా స్విచ్చా న్ చేశారు. అనంతరం కాన్సెప్ట్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. దర్శకుడు పవన్ శంకర్ మాట్లా డుతూ, మంచి సస్పెన్స్‌తో ఈచిత్రంఉంటుం దన్నారు.. నిర్మాత పల్లపు ఉదయ్‌కుమార్,డిఓపి ఉరుకుందరెడ్డి, విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, అయూషి పటేల్, అనుశ్రీ తదితరులు మాట్లాడారు.

# 'గామి'ని థియేటర్లలో ఎంజాయ్ చేయాలి : అడివిశేష్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక చిత్రం 'గామి',. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్ శబరీష్ నిర్మించిన ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్... ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుమంచిస్పందన వచ్చింది. ఈచిత్రం మార్చి 8న విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో అడివిశేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈవేడుకలో భాగంగా కావటం ఆనందంగా ఉందని అన్నారు. విశ్వక్‌సేన్ అద్భుతమైన టాలెంటెడ్ నటుడని అన్నారు.. తన నిజాయితీ గల మనసు కోసమే ఇక్కడకు వచ్చానని



అన్నారు. గామి ట్రైలర్ చూసిన తర్వాత సినిమా హిట్ అవ్వాలని అన్పించిందన్నారు. అందరం థియేటర్లలో కలుద్దామని, ఈసినిమాను ఎంజాయ్ చేద్దామన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, దర్శకుడి మాటల్లోని నిజాయితీని నమ్మానని అన్నారు. దాని ఫలితమే నా జీవితంలో గామి లాంటి సినిమా ఉందన్నారు జీవితంలో నేను కలిసిన అత్యంత నిజాయితీగల వ్యక్తి విద్యాధర్ అని అన్నారు.విక్కీఅన్న ప్రాజెక్టులోకి రావటం మా నమ్మకం నిజమైందని, ఆయన రావటంతో సినిమా స్కిల్ పెరిగిందని తెలిపారు.. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్ కాగిత, హీరోయిన్ చాందినీ చౌదరి, దర్శకుడు వశిష్ట, ఎస్కేయన్, దర్శకుడు అజయ్‌భూపతి, నవదీప్ తదితరులు మాట్లాడారు.

# ఇటలీలో సాంగ్ షూటింగ్

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్, నాగ్ అశ్విన్ క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న భారీ చిత్రం కల్కి 2898 ఏడి.. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపదుకొనే, దిశాపటానీ వంటి ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించబోతోంది.. తాజాగా యూనిట్ సాంగ్ షూటింగ్ కోసం ఇటలీ వెళ్లింది. ప్రభాస్, నాగ్ అశ్విన్, దిశాపటానీతోపాటు యూనిట్ కలిసి దిగిన ఫొటోను ఈసందర్భంగా మేకర్స్ షేర్‌చేశారు. ఇటలీలోని అద్భుతమైన లొకేషన్స్‌లో పాటను చాలా గ్రాండియర్‌గా చిత్రీకరించనున్నారు.. ఈచిత్రం



గత ఏడాది శాన్ డియాగోకామిక్ -కాన్‌లోసంచలనం సృష్టించింది.. టీజర్ గ్లింప్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈచిత్రం సైన్స్‌ఫిక్షన్ చిత్రంగా ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతోంది... ప్రేక్షకులు ఎంతోఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం మే 9నప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు-2024

ఎంతో మంచి గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక, నిరానమతలు తెలుగు సినిమా ఘనతను ప్రపంచానికి చాటారు. అలాంటి వారిని గౌరవించుకునే ప్రయత్నం చేస్తోంది ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డుల కార్యక్ర మం. తెలుగు ఫిల్మ్ అండ్ టెలి విజన్ వెల్ఫేర్ ఫోరమ్ నుంచి నాగబాల సురేష్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల కార్యక్రమాన్ని



నిర్వహి స్తున్నారు. విజన్ వివికె హౌసింగ్ ప్రై.లి. సంస్థ అధినేత విజయ్ కుమార్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు తీసుకున్నారు.. ఈనెల 16న హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఐకాన్స్ అవార్డుల కార్యక్రమం జరగనుంది.. కాగా గురువారం ఫిలింఛాంబర్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. నటి దివ్యవాణి, జ్యూరీ సభ్యుడు జర్నలిస్టు ప్రభు తదితరులు ప్రసంగించారు.





